నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 06 డిసెంబర్ 2023 www.navatelangana.com

జీవరాశి వనుగడకు నేల జీవనాధారం



నవతెలంగాణ-రాయపోల్

విశ్వంలో సకల జీవరాశి మనుగడకు నేల జీవనాధారమని దేశ్ పాండే ఫౌండేషన్ కోఆర్డినేటర్ దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం వీరనగర్ గ్రామంలో దేశ్‌పాండే ఫౌండేషన్ బీసీఐ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. రైతులకు నేలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవరాశి మనుగడకు భూమి కీలకమని, వాతావరణ మార్పులు, భూమిని కాలుష్యం చేస్తున్నాయని తెలిపారు. నేల క్షీణత వల్ల కొన్ని నేలలు పోషకాలు తగుతున్నాయని, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు, గడ్డి మందుల వాడకం తగ్గించాలని తెలిపారు. ప్లాస్టిక్ పదార్థాలు, వరి కొయ్యలను కాల్చేయడం వలన భూమిలో పోషకాలు తగ్గుతాయని తెలిపారు. భూమి మెరుగు పడడం కోసం సహజ ఎరువులు, జీవన ఎరువులు, ఆర్గానిక్ మాన్యూర్ వాడడం వలన భూమి సాంద్రత పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో దేశ్‌పాండే ఫౌండేషన్ సిద్దిపేట క్లస్టర్ కోఆర్డినేటర్ ఎనుముల వినోద్‌రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం, పింఛన్ డబ్బుల కోసం చెప్పుల క్యూ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్దుర్తి బ్యాంకు వద్ద రెండు మూడు రోజుల నుంచి ధాన్యం, పింఛన్ డబ్బుల కోసం రైతులు, వృద్ధులు పరుగు పరుగున వచ్చి నిరీక్షిస్తున్నారు. మంగళవారం ఆన్లైన్ ప్రాబ్లం కారణంగా మంగళశారం బ్యాంకు సిబ్బంది చేసేదేమి లేక బ్యాంకు గేటు తెరవలేదు. దీంతో ఏ టైంలోనైనా పిలుపు రాకపోతుందా అనే ఆశతో రైతులు, వృద్ధులు లైన్‌లో చెప్పులు పెట్టి పక్కనే ఆరుబయట నిరీక్షించారు. చెప్పుల లైన్ చూస్తుంటే గతం గుర్తుకొస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. గతంలో ఫర్టిలైజర్ కోసం లైన్లో చెప్పులు పెట్టి నిరీక్షించే వారిమని, ఇప్పుడు డబ్బుల కోసం నిరీక్షిస్తున్నామన్నారు. మొన్నటి వరకు ఎన్నికల కోడు ఉండడంతో తాము ధాన్యం డబ్బులు డ్రా చేసుకోలేకపోయామని అన్నారు. కోడు ముగిసిన తర్వాత బ్యాంకుకు వస్తే వివిధ కారణాల వలన ధాన్యం, పెన్షన్ డబ్బులు చేతికందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రివర్గంలో.. బెర్త్ ఎవరికి !



- దామోదర్ రాజనరసింహకు కన్‌ఫామా?
- ఉమ్మడి రాష్ట్రంలోనే డిప్యూటీ సీఎంగా చేసిన అనుభవం
- మాదిగ ఉప కులానికి ప్రాధాన్యతివ్వాలనే డిమాండ్
- ఓడినా జగ్గారెడ్డి సైతం ప్రయత్నాలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో గెలిచింది ముగ్గురే
- ఇద్దరు తొలిసారి అసెంబ్లీకి ఎన్నిక
- సీనియర్లు జగ్గారెడ్డి, చంద్రశేఖర్ ఓటమి

సీఎల్పీ లీడర్‌గా ఎన్నికైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్నారు. ఆయన ఈనెల 7న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గం ఏర్పడనుంది. ఆ మంత్రివర్గంలో ఎవరెవ్వరికి చోటు లభిస్తుందనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ అధిష్టానంతో పాటు సీఎం కాబోతున్న రేవంత్‌రెడ్డి అభిప్రాయం మేరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించే అవకాశముంది. ఆ వరుసలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఎవరికైనా అవకాశం వస్తుందా? లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచారు. గెలిచినవారిలో దామోదర్ రాజనరసింహ సీనియర్ నాయకుడు. మిగతా ఇద్దరు సంజీవరెడ్డి, రోహిత్‌రావు ఇద్దరు కూడా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో సీనియర్ నాయకులుగా ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా, మంత్రిగా పని చేసిన దామోదర రాజనరసింహకు ఒక్కరికి మాత్రమే క్యాబినెట్‌లో బెర్త్ దొరికే అవకాశముంది. మరో ఇద్దరు సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, చంద్రశేఖర్ ఓడిపోవడంతో మంత్రివర్గానికి దూరం కావాల్సి వచ్చింది. అయినా జగ్గారెడ్డి కూడా మంత్రివర్గంలో చోటు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలుండగా కాంగ్రెస్ కేవలం మూడు స్థానాల్లోనే గెలుపొందింది. అందోల్ నుంచి దామోదర్ రాజనరసింహ, మెదక్ నుంచి మైనంపల్లి రోహిత్‌రావు, నారాయణఖేడ్ నుంచి పట్లోళ్ల సంజీవరెడ్డి మాత్రమే కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. గెలిచేందుకు అవకాశమున్న సంగారెడ్డి నుంచి తూర్పు జగ్గారెడ్డి, జహీరాబాద్ నుంచి డాక్టర్ చంద్రశేఖర్ ఓడిపోయారు. వీరిద్దరు గెలిస్తే తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడబోయే కొత్త మంత్రివర్గంలో చోటు లభించేదని ఆ పార్టీ వాళ్లు అభిప్రాయపడుతున్నారు. వీరిద్దరు ఓడిపోవడంతో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు కోసం పోటీ పడేవాళ్ల సంఖ్య తగ్గిందని చెప్పాలి. గెలిచిన ముగ్గురిలో కేవలం దామోదర్ రాజనరసింహ మాత్రమే మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశముంది. మిగతా ఇద్దరు కూడా కొత్తవాళ్లు కావడంతో వాళ్లను పట్టించుకునే అవకాశముండదు.

దామోదర్ రాజనరసింహకు అవకాశం వచ్చేనా?

రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఉన్న ఏకైన సీనియర్ నాయకుడు దామోదర్ రాజనరసింహకు చోటు లభిస్తుందని చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి కాంగ్రెస్ నుంచి గెలిచిన ముగ్గురిలో దామోదర్ రాజనరసింహనే సీనియర్. సీనియర్‌గా ఉన్న తనకు కీలకమైన డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలోనే డిప్యూటీ సీఎంగా పని చేసిన అనుభవంతో పాటు ఎస్సీల్లో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారంటున్నారు. కాంగ్రెస్‌లో గెలిచిన ఎస్సీ ఎమ్మెల్యేలలో ఏడుగురు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారున్నారు. వీరిలో దామోదర్ రాజనరసింహనే సీనియర్‌గా ఉన్నందున ఆయన్ను కాదంటే తలనొప్పులు తప్పవనే చర్చ ఉంది. ఢిల్లీ పెద్దల దగ్గర లాబీయింగ్ ఉండడమే కాకుండా సామాజిక పొందిక, సీనియారిటీ అన్ని విధాలా అర్హతలున్నందున ఉప ముఖ్యమంత్రి లేదంటే కీలకమైన మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి నియామకం అయినందున భట్టి విక్రమార్కను డిప్యూటీ సీఎంగా నియమించే అవకాశముంది. భట్టికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చాక మళ్లీ అదే సామాజిక వర్గం నుంచి దామోదర్ రాజనరసింహకు కూడా డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడం కుదరని పరిస్థితి ఉంటది. దీంతో మంత్రి వర్గంపైనే ఆశలు పెట్టుకోవాలి. దామోదర్‌ను మంత్రివర్గంలోకి కాకుండా శాసన సభాపతిగా నియమించే అవకాశాలున్నాయనే ప్రచారముంది. ఎందుకంటే ఎస్సీ సామాజిక వర్గం నుంచి మంత్రి పదవుల కోసం గడ్డం వినోద్, వివేక్ ఇద్దరు కూడా ఢిల్లీ వెళ్లి ప్రయత్నిస్తున్నారు. అదే విధంగా ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన ప్రసాద్‌రావు కూడా ఆశిస్తున్నారు. వీరితో పాటు యువ దళిత ఎమ్మెల్యేలు కూడా ప్రయత్నాలు సాగిస్తున్నారు. రేవంత్‌రెడ్డితో దామోదర్‌కు సఖ్యత లేకపోవడం ఒక కారణంగా చెబుతున్నారు.

ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం

దామోదర్ రాజనరసింహ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంలో మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయనకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో కీలకమైన పదవి ఇవ్వాలని కోరుతున్నారు. అందోల్ నియోజకవర్గం నుంచి 1989లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన 2004లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2006లో వైఎస్సార్ మంత్రివర్గంలో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. 2009లో తిరిగి మూడోసారి కూడా ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో కూడా మంత్రిగా పనిచేశారు. 2011 జూన్ 10 తెలంగాణ ఉద్యమం పీక్ స్టేజీలో ఉన్న వేళ దామోదర రాజనరసింహకు ఉప ముఖ్యమంత్రిగా అవకాశం లభించింది. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు పార్టీపరంగా కూడా దామోదర్ 2023 ఆగస్టు 20 కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత సభ్యులుగా కూడా నియమించబడ్డారు. దామోదర్ రాజనరసింహ తండ్రి రాజనరసింహ కూడా అందోల్ నుంచి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ఓడిన జగ్గారెడ్డికి ఇస్తారా?

సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఓడిపోయారు. ఆయన గెలిస్తే తప్పని సరిగా మంత్రివర్గంలో ఉండేవారు. ఆయన ఓటమి పాలైనందున మంత్రివర్గానికి దూరమయ్యారనే చర్చ ఉంది. జగ్గారెడ్డికి పార్టీలో ఉన్న మైలేజీని బట్టి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారనే చర్చ ఉంది. రాహుల్‌గాంధీ వద్ద జగ్గారెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉంది. రాహుల్ గాంధీ జోడో యాత్రలో సంగారెడ్డి వచ్చారు. ఆ యాత్రకు భారీ జనసమీకరణ చేసి జగ్గారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇటీవల సంగారెడ్డి ఎన్నికల ప్రచార సభకు కూడా రాహుల్‌గాంధీ వచ్చారు. ఆ సందర్భంగా జగ్గారెడ్డిని రాహుల్ పొగిడారు. దీంతో ఆయనకున్న పరిచయాలతో ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రిపదవి తెచ్చుకుంటారంటున్నారు. జగ్గారెడ్డి సైతం దామోదర్ రాజనరసింహ మాదిరే రేవంత్‌రెడ్డికి వ్యతిరేకులుగా ఉన్నారు. దీంతో వీరిద్దరికి ఏ మేరకు అవకాశం వస్తుందో వేచి చూడాలి. వీరితో పాటు మైనంపల్లి హనుమంతారావు కొడుకు రోహిత్‌రావు కూడా ఏదో ఒక కీలక పదవి ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. హనుమంతారావు ఓడిపోయినందున ఆయనకు బదులు కొడుక్కు పదవి ఇవ్వొచ్చంటున్నారు.

పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత



నవతెలంగాణ దుబ్బాక రూరల్

అక్బర్‌పేట భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ర్యాకం శ్యామ్ రెడ్‌మీ స్మార్ట్ మొబైల్‌ను ఏడు నెలల క్రితం పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో బాధితుడి వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. నూతన టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను గుర్తించి మంగళవారం బాధితుడికి ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై భువనేశ్వర్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఆ ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్‌స్టేసన్‌లో అప్పగించాలన్నారు. కార్యక్రమంలో క్రైమ్ పార్టీ సిబ్బంది సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నవతెలంగాణ- కొల్చారం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం కొల్చారం గ్రామ శివారులోని లోతువాగు మూలమలుపు వద్ద చోటుచేసుకుంది. కొల్చారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన కె.రణధీర్ (27) మెదక్‌లో ప్రైవేట్ కంపెనీ సీడ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం విధి నిర్వహణలో భాగంగా మెదక్ నుంచి హైదరాబాద్‌కు తన మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో కొల్చారం లోతువాగు మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన గల డివైడర్‌కు ఢీకొట్టాడు. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి సోదరుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేతకిలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- ఝరాసంగం

సంగారెడ్డి జిల్లాలో దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం నుంచి రెండోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే కావడంతో తనసొంత గ్రామమైన ఝరాసంగంలో అడుగిడి పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. గర్భగుడిలోని స్వామివారికి అభిషేకించి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా పూలమాలతో ఆయనను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

చేసిన అభివృద్దే గెలిపించింది

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఓ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తనను మరోసారి ఎన్నుకున్నారని పేర్కొన్నారు. ఎప్పటిలాగే నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకంత్ పాటిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గజ్వేల్ నుంచి నాలుగుసార్లు విజయం సాధించిన సైదయ్య




నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నియోజ కవర్గం 1952లో ఆవిర్భవి ంచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇద్దరే ఎమ్మెల్యేలను ఈ ప్రాంతం ఎక్కువగా ఆదరిం చింది. 1962లో జరిగిన అసెం బ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వెంకటస్వామిపై స్థానిక నినాదంతో గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం చెందిన గజ్వేల్ సైదయ్య గెలుపొందించారు. అక్కడి నుండి వరుసగా 1978 వరకు నాలుగు సార్లు విజయం సాధించిన ఘనత ఒక్క సైదయ్యకే రికార్డు ఉంది. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచిన రికార్డు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం 2014 తొలిసారిగా గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్ గెలిచి రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2018లో రెండోసారి కేసీఆర్ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2023 ఎన్నికల్లో సైతం మూడోసారి గెలిచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రికార్డుకు ఎక్కారు. ఉమ్మడి రాష్ట్రంలో 1985, 1999లో టిడిపి ఎమ్మెల్యే బెజ్జం సంజీవరావు రెండుసార్లు గెలుపొందారు. 1983, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గీతారెడ్డి విజయం సాధించారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి మహిళా అభ్యర్థిగా రికార్డ్ సాధించారు. మిగతా వారంతా ఒక్కొక్కసారి గెలిచి తర్వాత ఓటమి చెందారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తొగుట

తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తామని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. షాదీముబారక్ చెక్కులు కూడా అందజేస్తామన్నారు.

రోడ్లపై తడిసిన ధాన్యం

- మిచాంగ్ తుఫాన్‌తో రైతులకు నష్టం




నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రాంతంలో మిచాంగ్ తుఫాన్ కారణంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తుండటంతో రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం తడుస్తోంది. నియోజకవర్గంలో పలు మండలాల్లో తుఫాన్ కారణంగా భారీగా వర్షం కురుస్తోంది. వేసవి ఎండలు మాదిరిగా ఎండలు కాయడంతో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకున్నారు. సోమవారం రాత్రి నుంచి వర్షం ప్రారంభమై మంగళవారం రోజంతా కురియడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో రైతులు ముందస్తుగా టార్పాన్లు కప్పినా ఫలితం లేకుండాపోతోందని రైతులు పేర్కొంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాన్ రూపంలో శ్రమను భూమి పాలవుతోందని వాపోతున్నారు. పంట కోసి మార్కెట్‌కు తీసుకొస్తే అధికారులు సకాలంలో కొనుగోలు చేయకపోవడం.. ధాన్యాన్ని ఎండబెట్టుకుని తీసుకురావాలని చెప్పడంతో రైతు రోడ్లపై పంటను ఆరబెట్టుకుంటున్నారు. తుఫాన్ రావడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోతోందని వాపోతున్నారు. ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలని గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, మర్కుక్, కొండపాక, తూప్రాన్ మనోహరాబాద్, కుకునూరు పల్లి మండలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలం పంట సాగులో భాగంగా గజ్వేల్, ములుగు వ్యవసాయ డివిజన్ లో వరి 80 వేల ఎకరాల పంటను రైతులు సాగు చేశారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం వరి సాగు మూడు లక్షల 20 ఎకరాలు రైతులు సాగు చేశారు. ఇందులో సగం పైగా కోతలు బట్టి ధాన్యాన్ని కొందరు విక్రయించుకోగా మరికొందరు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో మిచాంగ్ తుఫాన్ వచ్చి ధాన్యాన్ని పూర్తిగా తడిపిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి 1.80 లక్షల ఎకరాలు సాగు చేశారు. కొంత పత్తి కూడా రైతులు మార్కెట్లో విక్రయించుకుంటున్నారు. మరో రెండు మూడు దఫాల్లో పత్తి ఏరే అవకాశం ఉంది. పత్తికి ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. వరి మాత్రమే కోసి ఆరబెట్టుకుని రైతులకు కొంత నష్టం జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ కాగితాలు వరి ధాన్యంపై కప్పుకోవాలని సూచిస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గజ్వేల్ నుండి రాయపోల్, దౌల్తాబాద్, రామయంపేట్ కు వెళ్లే రోడ్డులో ధాన్యం ఆరబెట్టారు. గజ్వేల్ నుండి చేగుంటకు, తూప్రాన్, జగదేపూర్, గజ్వేల్ తదితర రోడ్డులో ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. గజ్వేల్ నుండి కొల్గుర్, సిద్దిపేటకు వెళ్లే మార్గంలో రోడ్డుపైనే ధాన్యాన్ని ఆరబెట్టుకోగా తుఫానుతో పూర్తిగా తడిసి ముద్దయింది.

రైతులను ఆదుకోవాలి



మిచాంగు వర్షంతో రోడ్లపై తడుస్తున్న ధాన్యం కొనుగోలు కష్టమని రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని నష్టపరిహారం ఇవ్వాలని మనవి.

\- రైతు రాములు

మిచాంగ్ తుఫాన్ దాటికి తడిసిన ధాన్యం

నవతెలంగాణ-మర్కుక్

మిచాంగ్ తుఫాన్ దాటికి రైతులు పండించిన వరిద్యానం తడిసి ముద్దైంది. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలకు, 9 రెవెన్యూ గ్రామాలకుగాను వర్షాకాలంలో రైతులు 7,500 ఎకరాలు వరి సాగు చేశారు. 40 శాతం వరి కోతలు కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చారు. అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, శివారు వెంకటపూర్ గ్రామాలలో ఐకెపి కేంద్రం, మర్కుక్, దామరకుంట, ములుగు పీఏసీఎస్ కేంద్రం, వరదరాజ్ పూర్, చేబర్తి గ్రామాలలో జగదేవపూర్ పీఏసీఎస్ ద్వారా కొనుగోలు ఏర్పాటు చేశారు. వారంరోజులగా వడ్లు ఆరబోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లిన సమయంలోనే సోమవారం, మంగళవారం కురిసిన వర్షంతో వరి దాన్యం తడిసిపోయింది. 60 శాతం వరి కోతలు కోయాల్సివుంది. తుఫాన్ కారణంగా పంటలు నేలపాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

తుఫాన్ ప్రభావంతో వర్షం

నవతెలంగాణ-నంగునూరు

తుఫాన్ ప్రభావంతో మంగళవారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో గాలివాన కురిసింది. సోమవారం అంతంతమాత్రంగానే కురిసిన వర్షానికి తోడు మంగళవారం ఉదయం నుంచి వర్షం పడింది. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి పోయింది. రోడ్ల మీద ఆరబెట్టిన ధాన్యం కాపాడుకోవడానికి రైతులు ఉరుకులు పరుగులు తీశారు. కోతకు వచ్చిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను కారణంగా కురిసిన వర్షానికి కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొన్నారు.వర్షానికి తీవ్రంగా నష్ట పోయామని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ వర్షంతో వాతావరణ పూర్తిగా చల్లబడింది.రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నంగునూరు తహశీల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా రేణుక ఎల్లమ్మ కల్యాణాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సుంకు కార్యక్రమం, ఐరెన్లు తీసుకొచ్చి రేణుక ఎల్లమ్మ- జమదగ్ని రాజు కల్యాణం నిర్వహించారు. పంచరంగుల పట్నాలు వేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మర్కుక్ జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపీటీసి గోలి నరేందర్ లు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా బోనాలు

మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల, జమిడిక మోతలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలతో బోనాలను ఊరేగించి రేణుకా ఎల్లమ్మకు బోనాలు తీశారు. అనంతరం అమ్మవార్లకు నైవేద్యం సమర్పి ంచి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాము లు గౌడ్, గ్రామ గౌడ సంఘం కుల పెద్దలు దుద్దెడ నర్సింలు గౌడ్, నాగరాజు గౌడ్, యాదగిరి గౌడ్ ,సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, నాగేష్ గౌడ్, బాబుగౌడ్, రాజు గౌడ్, సత్తయ్య, రఘుపతి, లక్ష్మణ్, బాను, అనిల్, శ్రీను తదితరులున్నారు

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాకలో ప్రత్యర్థులపై భారీ మెజార్టీతో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలిచిన సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో తన గెలుపు కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానన్నారు. పార్టీ కోసం, తన గెలుపు కోసం క్రియాశీలకంగా పని చేసిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. దుబ్బాకలో 53,707 ఓట్ల మెజార్టీ కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అంతక ముందు తన గెలుపు కోసం కష్టపడి పని చేసి సర్పంచ్ పర్షరాములు, కనకరాజులతో పాటు గ్రామ శాఖ, సోషల్ మీడియా వారియర్స్, బూత్ కమిటీ అధ్యక్షులను శాలువాతో సత్కరి ంచి ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్ర మంలో సర్పంచ్ వెంట అధ్యక్షులు ముక్కపల్లి మహేం దర్, బూత్ అధ్యక్షులు ఐలయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు, పార్టీ నాయకులు మండల కనకయ్య లింగం, బాలరాజు, హరీష్, రమేష్, అరవింద్, కార్తిక్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

పార్కు స్థలం కబ్జా..

నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

కౌన్సిలర్ చంద్రయ్య డిమాండ్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో గల పార్కు స్థలం కబ్జాకి గురైందని.. ఆ స్థలంలో ఇల్లు కూడా నిర్మించారని ఒకటో వార్డు కౌన్సిలర్ చంద్రయ్య ఆరోపించారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. పార్కు స్థలంలో ఇంటి నిర్మాణాన్ని ఎలా చేపడతారని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి.. చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

సునీతమ్మకు శుభాకాంక్షలు తెలిపిన శివశంకర్‌రావు



నవతెలంగాణ-హత్నూర

నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని కార్మిక విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.వి. శివశంకర్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గానికి అభివృద్ధి పరుస్తూ.. ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రజల కోసం పనిచేసే ప్రజా నాయకురాలు సునీత లక్ష్మారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ బోర్డు మెంబర్ కె.వి రమణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి పట్టంగట్టిన ప్రజలకు ధన్యవాదాలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టంగట్టేలా కారు గుర్తుపై ఓటేశారని.. వారందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామా రవి కిరణ్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవా రం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటివరకు జహీరాబాద్ మున్సిపాల్టీకి సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు కూడా జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మరోమారు బీఆర్ఎస్‌కే మద్దతుగా నిలిచారన్నారు. జహీరాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని 24 పాత వార్డుల్లో మాణిక్‌రావుకు 6861 ఓట్ల మెజార్టీ వచ్చింద న్నారు. అలాగే మున్సిపాల్టీ పరిధిలోని ఐదు విలీన గ్రామాల్లో మాణిక్‌రావుకు 2085 ఓట్ల మెజారిటీ వచ్చిందన్నారు. జహీరాబాద్ మున్సిపాల్టీ, విలీన గ్రామాల్లో భారీ మెజార్టీ రావడానికి కృషిచేసిన పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తలకు , మాజీ చైర్మెన్‌లకు, మాజీ కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని.. జహీరాబాద్ మున్సిపాల్టీకి నిధులను మంజూరు చేయించారని, స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇంత పెద్ద మెజార్టీ రావడానికి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులే కారణమన్నారు.



బాల్‌రెడ్డిని సత్కరించిన ఉత్తర భారతీయులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఉత్తరాదికి చెందిన కార్యకర్తలు, అభిమానులు జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించినందుకు బాల్‌రెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన గృహ ప్రవేశవేడుకలో పాల్గొన్న బాల్‌రెడ్డి..

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో గల హిమ్రా అఖిల నూతన గృహ ప్రవేశ వేడుకలో మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించారు.



రాష్ట్రంలో విజయదుందుబి మోగించిన కాంగ్రెస్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిందని బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివసాయి జెట్లింగ్ అన్నారు. ఈ మేరకు గాంధీ విగ్రహం సర్కిల్‌లో మంగళవారం టపాసులు కాల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.



మన ఆరోగ్యం మన చేతుల్లోనే..

ఆస్క్ ఫౌండేషన్ కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయ్ ఎళ్లండి

నవతెలంగాణ-రామచంద్రాపురం

'మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది' అని ప్రముఖ ప్రొఫెసర్ విజయ్ అన్నారు. తెల్లాపూర్‌లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు ఉచిత ఆరోగ్య పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ ప్రముఖ ప్రొఫెసర్ విజయ్ పాల్గొని ప్రసంగించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదని.. దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెల్లాపూర్ లోని ఆస్క్ ఫౌండేషన్ చైర్మన్ సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్క్ ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో ఎందరో విద్యార్థులకు విద్యాబోధన, మంచి ఆహారం, ఆరోగ్యాన్ని పేద ప్రజలకు అందిస్తుండడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. దేశంలోనే వివిధ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులకు ఇక్కడ విద్యాబోధన తోపాటు ఉపాధి కల్పనకు చేస్తున్న కృషి ఎంతో స్వాగతించదగ్గ విషయమన్నారు. సత్తయ్య మనవరాలు కౌన్సిలర్ భరత్, లక్ష్మీల కూతురు కౌశంవి పుట్టినరోజు సందర్భంగా తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన సుమారు 500 పేద కుటుంబాలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించేందుకు ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. 500 కుటుం బాలకు ఆరోగ్య పరీక్షలు అంతేకాకుండా వారి డేటాను పూర్తిగా సంక్షిప్త పరచడంతోపాటు రోగాలు పడిన వారికి మంచి ఆసుపత్రికి రెఫెర్ చేసేందుకుగాను ఆస్క్ ఫౌండేషన్ ముందుకు వస్తుండడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి ప్రత్యామ్యాయం అని కాకుండా అన్ని ప్రభుత్వం పైనే ఆధారపడకుండా ప్రభుత్వం చేయని కార్యక్రమాలను పేద ప్రజలకు సేవ చేయాలని ప్రతి ఒక్కరూ ఉన్నంతలో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మనుషులు, జంతువులు అదేవిధంగా పర్యావరణం మంచిగా ఉన్నప్పుడే అందరూ బాగుంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ కిషన్, సతీష్, ఆస్క్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'దామోదర' జన్మదిన వేడుకలు

- భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
- జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం





నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ, కూతురు త్రిషల జన్మదిన వేడుకలను అందోల్ మండలం సంగుపేట వద్దగల లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటి పుట్టినరోజు కావడంతో.. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫంక్షన్ హాల్ వద్దకు భారీగా చేరుకున్నారు. ముదుగా అందోల్‌లోని రంగనాథ స్వామి దేవాలయంలో రాజనర్సింహ, త్రిష ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం జన్మదిన వేడుకల్లో వారు పాల్గొని కేక్ కట్ చేశారు. నియోజకవర్గానికి చెందిన నాయ కులు కార్యకర్తలు కేకులు తీసుకువచ్చి వారితో కట్ చేయించి.. గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకుడు జాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని త్రిష ప్రారంభించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వారు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, చిట్టిబాబు, శంకర్, సురేష్, వెంకటేశం, ప్రవీణ్, డాక్టర్ వీరన్న, శ్రీధర్, వినయ్, శ్రీకాంత్, నాగరాజు, దుర్గేష్, చందర్, శివరాజ్, నరేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, రమేష్, సంగమేశ్వర్ గౌడ్, మధు, రాజు, సతీష్, సుభాష్ రావు, శేషారెడ్డి, రవి, రామకృష్ణ, ప్రదీప్ గౌడ్, శరత్ బాబు, హరికృష్ణ గౌడ్, అశోక్, అలీ అబ్బాస్, జి షాన్, కాజా తదితరులు పాల్గొన్నారు.




1వ వార్డులో స్వీట్ బాక్స్‌ల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ, కూతురు త్రిష జన్మదిన సందర్భంగా జోగిపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, మాజీ వార్డు మెంబర్ చింతకుంట శివల ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు స్వీటు బాక్సులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో తమ ప్రియ తమ నేత దామోదర రాజనర్సింహకు భారీ మెజార్టీ ఇచ్చిన అందోలు నియోజకవర్గం ప్రజలకు, జోగిపేట మున్సిపల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు బాయికాడి నర్సింలు, మదారి రాజు, గొర్ల కాడి మల్లే శం, శ్రీనివాస్, ఎర్రగోళ్ల రమేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతారెడ్డిని కలిసిన జెడ్పీ వైస్ చైర్మెన్ బృందం



నవతెలంగాణ-జిన్నారం

నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ బృందం, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి బృందం మంగళవారం ప్రత్యేకంగా కలిశారు. శాసనసభ ఎన్నికల్లో నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి విజయదుందుభి మోగించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బీఆర్ఎస్ నేతలు ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు సోలక్ పల్లి ప్రభాకర్ రెడ్డి, జిన్నారం గాండ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మంద రమేష్, అనిల్ రెడ్డి, బ్రహ్మేంద్ర బృందం కలిసి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని ప్రత్యేకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సంగారెడ్డి మండలం, పట్టణం, కొండాపూర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షల తెలిపారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ విజయం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రభు గౌడ్, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

చైర్మెన్ పదవికి చింతా ప్రభాకర్ రాజీనామా..



తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పదవికి చింతా ప్రభాకర్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పంపారు. కాగా 28సెప్టెంబర్ 2022 రోజున చింతా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టి.. 14నెలల 7రోజుల పాటు పదవిలో కొనసాగారు.

భారీ మెజార్టీతో గెలిపించిన..
ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు



నవతెలంగాణ-జహీరాబాద్

భారీ మెజార్టీతో గెలిపించిన జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్‌తో కలసి మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తన గెలుపు కోసం పగలు, రాత్రులు కష్టపడిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారందరి కష్టానికి రుణం తీర్చుకుంటానని.. వారిలో ఒక్కడిగా ఉంటానన్నారు. అం దరి సహకారంతో జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని.. కార్యకర్తల నమ్మకాన్ని నిజం చేస్తానన్నారు. ఈ సమావేశంలో పార్టీ జహీ రాబాద్ మండ లాధ్యక్షులు తట్టు నారాయణ, పీఏసీఎస్ చైర్మెన్‌లు మచెందర్, సుభాష్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బండి మోహన్, ఝాంగీర్, అబ్దుల్లా, మోతీరాం, యూనిస్, సీనియర్ నాయకులు ఇజ్రాయెల్ బాబీ, ఎంపీటీసీ హఫీజ్, అక్రమ్,ఉపేందర్,దీపక్,షమీ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు, మహిపాల్‌రెడ్డిలను కలిసిన మాజీ జెడ్పీటీసీ





నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆయన నివాసంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మరోమారు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలిపి.. ఘనంగా సన్మానించారు. అలాగే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన నివాసంలో కొలను బాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓడిపోయినా జహీరాబద్‌లోనే ఉంటా..

- ఇక్కడి ప్రజలకు సేవ చేస్తా..
- మాజీ మంత్రి చంద్రశేఖర్



నవతెలంగాణ-జహీరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ.. తాను ఇక్కడే ఉండి జహీరాబాద్ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ మున్సిపాల్టీ పరిధిలో ఆధిక్యం రాకపోవడమే తన ఓటమికి ముఖ్య కారణమ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తనకు ఆశించిన విధంగా ఓట్లు వచ్చాయన్నారు. అయిన ప్పటికీ గట్టి పోటీ ఇచ్చేలా తనకు ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ.. ఇక్కడే ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు తీర్చి, అభివృద్ధి పనులు చేస్తానన్నారు. రాష్ట్రంలో అధికారంలో తమ పార్టీనే ఉన్నదని.. ఎవరూ కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఉజ్వల్‌రెడ్డి, రాములు యాదవ్, కాజనీయం, హనుమంతరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

భూ సారాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ



నవతెలంగాణ-జహీరాబాద్

భూమిని సారవంతంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని.. అది అందరి బాధ్యత అని జహీరాబాద్ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) బిక్షపతి అన్నారు. మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామంలో మంగళవారం ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించుకొని 'నేల సంరక్షణ' పై రైతులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలంటే ఇప్పటినుంచే మనం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, కలుపు మందులు వాడడంతో నేల కలుషితం అవుతున్నదన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు సార వంత మైన నేల కొట్టుకొని పోయి భూమికి నష్టం జరుగు తుందని, రైతులు ఇప్పటి నుంచే తగు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. భవిష్య త్ తరాలకు సారవం తమై న నేలను అందించేం దుకు కృషి చేయాలని సూచించా రు. విరివిగా మొక్కలు నాటినప్పుడే నేల కోతకు గురికాకుండా ఉండి.. సారవంతమైన నేలను కాపాడుకోవచ్చు అన్నారు. ఆనక ట్టలు, చెక్ డ్యా ములు నిర్మించడం ద్వారా కూడా నేల కోతను అరికట్టవ చ్చన్నారు. రైతులు కూడా తమ పొలాల్లో దొడ్డు సాలు పద్ధతిని వేయడం ద్వారా కూడా నేల కోతను అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రవీణ, విస్తరణ అధికారి ప్రదీప్ కు మార్, వీరేందర్, ప్రవీణ్ కుమార్ ,ఆత్మ సిబ్బంది శ్రీ చరణ్ , సాయికిరణ్, అజ్మత్ భాష, రైతులు అశోక్ పాండు యాదవ్, వెంకటేశం, శివన్న, అరవింద్ తదితరులున్నారు.

వట్‌పల్లి ఘనంగా త్రిష జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వట్‌పల్లి

అందోల్ నియోజకవర్గ శాసనసభ్యులు దామోదర రాజనర్సింహ కూతురు త్రిష జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వట్‌పల్లి చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. యువ నాయకురాలు త్రిష ప్రోత్సాహంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా మారిందని.. ఆమె నాయకత్వంలోనే తామంతా పని చేస్తామని వారు అన్నారు. ఆమె సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోనికి తీసుకుపో తామన్నారు. ప్రజా అభి వృద్ధిని కాంక్షించే అలాంటి నాయకురాలు.. రాబోయే కాలంలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్కోర్ చైర్మెన్, సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగమేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదీ రాబాదు, మాజీ సర్పంచ్ రమేష్, గౌతాపూర్ ఉపసర్పంచ్ భాష మియా, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి పెద్దన్న, పార్టీ నాయకులు శ్రీశైలం, గోపాల్‌రెడ్డి తదితరు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
బుధవారం | డిసెంబరు 06 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేగుంట

నూతనంగా ఎన్నికైన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం చేగుంట మండలం నాయకులు, మెదక్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. నిరంతరం శ్రమించిన నాయకులందరికి కొత్త ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుభాష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గౌర్రె వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాం

బీఆర్ఎస్ నాయకులు దయాకర్



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ఓడిపోయినంత మాత్రాన అధైర్య పడే ప్రసక్తే లేదని కే వెంకటాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాకర్ అన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రజలు ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటామన్నారు. మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. పద్మా దేవేందర్ రెడ్డికి అండగా ఉంటూ ఆమెకు వెన్నుదన్నుగా నిలుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలందరు పద్మా దేవేందర్ రెడ్డితోనే ఉంటామన్నారు.

నిరుపేద వధువుకు రూ.10 వేల నగదు

కాంగ్రెస్ నాయకులు అంజాగౌడ్



నవతెలంగాణ-కౌడిపల్లి

నిరుపేద వధువుకు పుస్తెమట్టెల కోసం రూ.10 వేల నగదును కాంగ్రెస్ నాయకులు వెంకాగోని అంజా గౌడ్ అందజేశారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంజాగౌడ్ రూ.10 వేల నగదును గ్రామానికి చెందిన పానుగంటి మాధవికి అందజేశారు. గత కొన్ని రోజుల క్రితం మాధవి తండ్రి చనిపోయాడు. మాధవి పెళ్లి కుదరడంతో ఆమె తల్లి శంకరమ్మ ఇబ్బందుదు పడుతున్న విషయాన్ని తెలుసుకుని నిరుపేద కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించామని అంజాగౌడ్ తెలిపారు. తిమ్మాపూర్ గ్రామంలో నిరుపేదల ఆడపిల్లల పెళ్లిల కోసం పుస్తెమట్టెలకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ సొసైటీ డైరెక్టర్ గౌడి మల్లేశం, పిల్లి శంకరయ్య, చల్ల నర్సింలు, నీరుడు పోచయ్య, ఊట్ల సురేష్, ఊట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న అయ్యప్ప స్వాములు



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కల గ్రామ సమీపంలో ఉన్న చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామికి అయ్యప్ప స్వాములు మంగళవారం మొక్కులు తీర్చుకున్నారు నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలిస్తే ఆంజనేయ స్వామికి 108 కొబ్బరికాయలు కొడుతామని నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు మొక్కుకున్నారు. అయితే సునీతారెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వామికి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వీరితోపాటు ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దేవా గౌడ్, నర్సా గౌడ్, రాములు, మహేష్, గంగారాం గౌడ్, శ్యామ గౌడ్ తదితరులు ఉన్నారు.

వికలాంగునికి ఎస్సీ కార్పొరేషన్ చెక్కు అందజేత



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2018-19 సంవత్సరానికి ఎస్సీ వికలాంగుని కోటా కింద మంజూరైన కార్పొరేషన్ చెక్కును ఎంపీపీ శేరి నారాయణరెడ్డి లబ్ధిదారునికి అందజేశారు మంగళవారం మండలంలోని బూరుపల్లి గ్రామానికి చెందిన తొగరి చరణ్‌కు వికలాంగుల కోటా కింద 2018-19 సంవత్సరానికి చెందిన లక్ష రూపాయల చెక్కును ఎంపీపీ నారాయణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల కోటా కింద గతంలో ఆర్థిక సాయం కోసం బూరుగుపల్లి గ్రామానికి చెందిన చరణ్ దరఖాస్తు చేసుకోగా మంజూరైన యూనిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామ్ ఇన్చార్జి ఎంపీఈవో నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

మహిళ రాష్ట్ర నాయకురాలు
చిలుముల సుహాసిని రెడ్డి



నవ తెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని మహిళా రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. సుహాసిని రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులతో పేరుకు పోయిందన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లకుపైగా సంపాదించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతతో కాంగ్రెస్‌కి స్పష్టమైన మెజార్టీ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఓట్ల ద్వారా కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఆమె తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలకు రూ.2500 గౌరవ వేతనం, అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల్లో నర్సాపూర్ నియోజకవర్గానికి కాళేశ్వరం నీళ్లు తెస్తామని చెప్పినా కనీసం పూడిక మట్టి కూడా తీయలేరన్నారు. నర్సాపూర్‌లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటివరకు అర్హులకు ఇవ్వక పోవడం వల్ల అవి శిథిలావస్థలోకి చేరాయన్నారు. పేరుకే బస్సు డిపో కానీ అన్ని రిపేర్ అయినా బస్సులు నర్సాపూర్ డిపోకు పంపిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధిలో ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-హత్నూర

హత్నూర మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నేడు(బుధవారం) నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శారదాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అధికారులు తమ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు.

చోరీల నియంత్రణలో పోలీసులు విఫలం

- దుంపలకుంట ఎల్లమ్మ ఆలయంలో హుండీ పగులగొట్టిన దుండగులు
- నిఘానేత్రాలున్నా నియంత్రణ కరువు
- భయాందోళనలో దుంపలకుంట, ఎనగండ్ల గ్రామస్తులు



నవతెలంగాణ-కొల్చారం

చోరీల నియంత్రణలో పోలీసులు తీవ్ర స్థాయిలో విఫలమైనట్లు తెలుస్తోంది. నెల రోజుల వ్యవధిలో గుర్తు తెలియని దుండగులు మూడుసార్లు ఆలయంలో హుండీ పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లిన ఘటన చర్చనీయాంశంగా మారింది. కొల్చారం మండలం దుంపలకుంట సమీపంలోని రేణుకామాత ఎల్లమ్మ ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీతోపాటు సామాగ్రి గది తాళాలు పగలగొట్టారు. అందులో ఉన్న సీసీ కెమెరాల సీపీయూ, సౌండ్ సిస్టంతో పాటు ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారు. వీటి విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దుండగులు గర్భగుడి తాళాలు సైతం పగలగొట్టి ఉత్సవ విగ్రహాలను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించారు. పోలీసులకు గతంలో వరుస దొంగతనాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాత్రి సమయాలలో పోలీసులు పెట్రోలింగ్ చేయటం లేదని దీంతోనే తడుచు దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రివేళ పెట్రోలింగ్ చేయడంతో పాటు ఎల్లమ్మ దేవాలయంలో చోరీకి పాల్పడిన వ్యక్తులను వెంటనే పట్టుకుని సొమ్ములు, వస్తువులు రికవరీ చేయాలని ఎనగండ్ల, దుంపలకుంట గ్రామస్తులు కోరుతున్నారు.





మాజీ మంత్రులు, మాజీ ఎంపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

హైదరాబాద్‌లోని మంత్రి హరీష్‌రావ్, మాజీ మంత్రి కేటీఆర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిలను మంగళవారం ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు కలిశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజక వర్గంలోని మనోహరాబాద్ మండలం నుంచి కేసీఆర్‌కు మంచి మెజారిటీ తీసుకు వచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అధికంగా మెజారిటీని తీసుకురావడంలో కష్టపడి పనిచేసిన వారికి మంత్రి హరీశ్‌రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణగుప్త తదితరులు ఉన్నారు.





ప్రారంభమైన పనులు నడవట్లే

నవ తెలంగాణ-కౌడిపల్లి

రెండు నెలలైనా నూతన గ్రామపంచాయతీ భవన పనులు నడవట్లేదు. మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని గత రెండు నెలల క్రితం నూతన గ్రామపంచాయతీకి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర రెడ్డి, చేతుల మీదుగా భూమి పూజ చేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు జరగకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం అక్టోబర్ 4వ తేదీన భూమి పూజ చేసినా, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన గ్రామ పంచాయతీల కోసం రూ.20 లక్షలు మంజూరు అయ్యాయి.



అష్టాదశ శక్తిపీఠ దేవాలయంలో లలిత సహస్ర పారాయణం



నవతెలంగాణ కొండపాక

కొండపాక శివారులోని ఆనంద నిలయ ఆవరణలో గల అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మంగళవారం రోజు వంద మంది మహిళలు సామూహిక లలిత సహస్ర పారాయణం చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు.

రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి గ్యారంటీ

బాణాసంచా కాల్చి సంబురాలు
నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ-సిద్దిపేట

రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి ముందుకు వెళ్తుందని పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్‌లు అన్నారు. సిద్దిపేటలో మంగళవారం రాత్రి స్థానిక బస్టాండ్ వద్ద ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే తెలంగాణ రాష్ట్ర సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబురాలు చేసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని, ప్రజల కోసం ఎన్నో సంక్షేమాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా పెన్షన్, రైతులకు 24 గంటల విద్యుత్, ఆరోగ్యశ్రీ ఇలాంటి ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదేపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా



నవతెలంగాణ-మర్కుక్

జగదేపూర్ పీఏసీఏ స్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు ఎర్రవల్లి కమ్మరి బాలరాజు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్ని కలలో ప్రజా తీర్పును గౌరవిస్తూ రాజీనామా చేశామన్నారు. ప్రభుత్వం మారినందున కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రజల పక్షాన, ప్రజల గొంతుకై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తనను పీఏసీఎస్ డైరెక్టర్‌గా గెలిపించిన ఎర్రవల్లి, వరదరాజపూర్ శివారు వెంకటాపూర్, నరసన్నపేట, గంగాపూర్ యూసఫ ఖాన్‌పల్లి గ్రామ ప్రజా ప్రతినిధులకు, రైతులుకు ధన్యవాదాలు తెలిపారు.

'ఉచిత ప్రయాణం' కోసం కండ్టకర్లతో గొడవ

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సులో మహిళా ప్యాసింజర్ కండక్టర్‌తో ఉచిత ప్రయాణ విషయమై గొడవ పడింది. అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారని.. అందుకే తాను టిక్కెట్ తీసుకునేది లేదని వాగ్వాదానికి దిగింది. కాగా ఉచిత ప్రయాణాల గురించి తమకు ఎలాంటి ఆదేశాలు లేవని.. ఖచ్చితంగా టిక్కెట్ తీసుకోవాలని కండక్టర్ వాదించింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య కాసేపు వాగ్వివాదం జరిగింది. కాగా రెండ్రోజుల నుంచి ఇలాగే పలువురు గొడవలకు దిగుతున్నారని కండక్టర్లు చెబుతున్నారు. స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో ప్రయాణికుల నుంచి తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెప్పారు.



సోనియా రుణం తీర్చుకునే అవకాశం కలిగింది

కాంగ్రెస్ నాయకుల సంబరాలు.



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ ప్రజల కల సాకారం చేసిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే అవకాశం కలిగిందని ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామిలు అన్నారు. మంగళవారం రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిగా ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలో తొగుట మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. 9 సంవత్సరాల నుంచి అరాచక బానిసత్వ పాలన అంతం అయ్యిందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలు కోరుకున్న ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతో సాధ్యమ వుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలకు కాంగ్రెస్ ప్రభు త్వం నెరవేరస్తుందని తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ శాసనసభపక్ష నేతగా ప్రకటించినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పాండవుల చెరువు వద్ద మంగళవారం వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తులసీ ధాత్రి నారాయణ పూజ, గోవుకు పూజలు నిర్వహించి అనంతరం కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, చిన్నారులు ఆట పాటల్లో పాల్గొ న్నారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ పాండవుల చెరువు మీద చక్కగా కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన కమిటీ సభ్యులను అభినందించి కార్తీక మాసం లో పూజలు, అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందని, ఉరుకుల పరుగుల జీవితంలో అపుడప్పుడు అందరూ సామూహిక వన భోజన కార్యక్రమాలు నిర్వహించుకోవడం వల్ల ఐక్యత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక వనభోజన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసిన సర్పంచులు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఏడవ సారి గెలుపొందిన మాజీ మంత్రి హరీశ్ రావును మంగళవారం హైదరాబాదులో ఆయన నివాసంలో సిద్ధిపేట రూరల్ మండల సర్పంచులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన సర్పంచులకు, ఎంపిటిసిలకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి అండగా ఉండి మరింత సేవ చేస్తానని తెలిపారు. సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, సదాశివరెడ్డి, బిక్షపతి, ఏల దేవయ్య, నీరటి కవిత రవీందర్, పంజా భాగ్యలక్ష్మి బాలయ్య, లక్ష్మి మల్లయ్య, వీణ దశరథం, ఉదయశ్రీ తిరుపతి, ఎల్లవ్వ, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-గజ్వేల్

దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గజ్వేల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి పాటు పాలకవర్గం శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్లు బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, పంబల అర్చన శివకుమార్, రజిత గౌడ్, రహీం, అతెల్లి శ్రీనివాస్ , అల్వాల బాలేష్, తలకొక్కలు భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, వంటేరు గోపాల్ రెడ్డి, మరియు కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

లైఫ్‌స్పాన్ ఫార్మా కంపెనీ ముందు కార్మికుల ధర్నా

నవతెలంగాణ-మర్కుక్

గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. మండలంలోని కర్కపట్ల గ్రామంలో లైఫ్‌స్పాన్ ఫార్మా కంపనీ ముందు మంగళవారం కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. గేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తూ కంపెనీ ఉద్యోగులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జీతాల కోసం గతంలో ఆందోళన చేసినప్పుడు ఏప్రిల్ 15లోపు చెల్లిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. నేటికీ జీతాలు ఇవ్వకపోవడంతో మంగళవారం పరిశ్రమ ముందు నిరసన తెలిపారు. తుఫాను సైతం లేక్క చేయకుండా వర్షంలో తడుస్తూ ధర్నా నిర్వహించారు. కంపెనీ యాజమాన్యం మర్కుక్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ డి.శంకర్ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. కార్మికుల సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం హర్షణీయం



నవతెలంగాణ-తొగుట

ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం హర్షణీయమని పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో దుబ్బాక ఎమ్మెల్యేగా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడం హర్షణీయమన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి 53 వేల పైచిలుకు మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆకుపచ్చ సిద్దిపేటకు సర్వం సిద్ధం

మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరం హరితహారం కోసం మొక్కలు నాటడా నికి రంగనాయక సాగర్ వద్ద నర్సరీలో సిద్ధంగా ఉన్నాయని కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో సిద్దిపేట పట్టణంలో హరితగారం లో భాగంగా నాటాల్సిన 1,51,000 మొక్కలను పరిశీలించినట్లు తెలిపారు. బోగన్ విల్ (తెలుపు రంగు,ఆకుపచ్చ రంగు,గులాబీ,పసుపు రంగు) అకాలిఫా(ఆకుపచ్చ, పసుపు పచ్చ), వేప, మహాగని, స్పతోడియా, బహెూనియ వంటి పలు రకాల మొక్కలను 2024-25 సంవత్సరం హరితహారం కొరకై సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే సిద్దిపేట పట్టణంలో చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిల్ సభ్యులు, సిద్దిపేట పట్టణ ప్రజల సహకారంతో పట్టణంలో ఎంతో పచ్చదనం పెంపొందించామని, అందరు సహకారంతో 2024-25 సంవత్సరంలో సైతం ఆకుపచ్చ సిద్దిపేటగా మార్చుకుందామన్నారు. నర్సరీ నీ మరింత విస్తరించుటకై రంగనాయక సాగర్ వద్ద మరో 4 ఎకరాల భూమిని చదును చేపిస్తున్నమని , తద్వారా మొక్కల పెంపకం పెరుగుదలను మరింత సులభతరం అవుతుందన్నారు. సిద్దిపేట పట్టణం ఆకుపచ్చగా ఉంచుటకై ఎక్కడా కూడా లేని విధంగా మన సిద్దిపేట పట్టణంలో మాత్రమే హరితహారం సిబ్బంది ఉండటం పట్టణంలోని ప్రతి మొక్క ను సంరక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో హరితహారం అధికారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ ఓటమి

- ఓటమిపై కాంగ్రెస్ పోస్టుమార్టం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బీటలువారాయి. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠంగా ఉండేది. బలమైన క్యాడర్ ముఖ్యమైన నేతలు ఉన్నారు. పార్టీలో కొంత క్యాడర్ జారిపోయినప్పటికీ మరికొందరు నాయకులను సమకూర్చుకున్నారు. ఇతర పార్టీల నుంచి, పాత నాయకులు పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. 2014 ముందు మొత్తం 7సార్లు కాంగ్రెస్ గెలిచింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన పడిపోయింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడుసార్లు కేసీఆర్ గెలుపొందగా మూడుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి చెందారు. 2014లో ఎన్నికల నాటికి సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న తూంకుంట నర్సారెడ్డి కేసీఆర్ చేతిలో ఓటమి చెందారు. 2018లో రెండోసారి కేసీఆర్ చేతులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఒంటెరు ప్రతాప్‌రెడ్డి ఓటమి చెందారు. 2023లో కెసిఆర్ చేతులో రెండో సారి నర్సారె డ్డి ఓటమి చెం దారు. కాం గ్రెస్ పార్టీకి 2014లో 34085 వే లు వచ్చా యి. కాంగ్రె స్ నుండి ఒంటేరు ప్రతాప్ రెడ్డి పోటీ చేయడంతో 2018 లో 65 వేలు,, 2023లో 33 వేల ఓట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి వచ్చి ఓటమి చెందారు. 2018లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఒంటెరు ప్రతాపరెడ్డి పోటీ చేయడం వల్ల 65 వేల ఓట్లు వచ్చాయి. నర్సారెడ్డి రెండుసార్లు పోటీ చేసిన 35 వేల ఓట్లు దాటలేదు. దినదినం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలహీనపడుతోంది. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో ఓటు బ్యాంకు మాత్రం 30 వేల వరకు ఉంటుంది. ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందిన సమయంలో 35 వేలలోపే ఓట్లు వస్తున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 32 వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి. 14.01 శాతం ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో అధికారం వచ్చినప్పటికీ గతం కంటే ఇక్కడ తక్కువ ఓట్లు రావటానికి కారణాలు ఏమిటో స్థానిక నాయకులు మండలాలవారీగా ఆరా తీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండే కాంగ్రెస్ పార్టీకి ఈ నష్టం వాటిల్లుతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు సాధించడానికి సరైన కృషి చేయడం లేదనే విమర్శలున్నాయి. అన్ని మండలాల్లో పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీ నాయకులు ఉన్నప్పటికీ ఓటింగ్ రాబట్టడంలో శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు కూడా కాంగ్రెస్ వైపు తిప్పుకోలేకపోయిందని విమర్శలు వస్తున్నాయి. రానున్న కాలంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆలోచన చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి డిస్కస్‌త్రో క్రీడకు విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-బెజ్జంకి

ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పాఠశాలల డిస్కస్ త్రో క్రీడలో మండ ల పరిధిలోని తోటపల్లి ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థిని సుదగోని జాగృతి బంగారు పతకం సాధించారు. ఈనెల 7 నుండి 9 వరకు హన్మకొండ పట్టణంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జాగృతి ఎంపికైంది. మంగళవారం పాఠశాల అవరణంలో సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని జాగృతిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థినికి గడియారాన్ని బహుమతిగా అందజేసి అభినందించారు. ప్రతి విద్యార్థి జాగృతిని స్ఫూర్తిగా తీసుకుని పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సర్పంచ్ నర్సింగ రావు సూచించారు. పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి


గుగ్గీల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల రిలే నిరవధిక ధర్నా



నవతెలంగాణ-బెజ్జంకి

గుగ్గీల్ల గ్రా మ శివారు లో తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయా లని గ్రామస్తులు డిమా ండ్ చేశారు. మంగళ వారం మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పాలకవర్గం సభ్యులతో కలిసి గ్రామస్తులు నిరవధిక రిలే ధర్నా చేపట్టారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 557, 559, 561లో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతులను రద్దు చేసేవరకు ధర్నా కొనసాగిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. సర్పంచ్ సీత లక్ష్మీవార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈటలకు కుల బలం దూరం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ సీటింగ్ ఎమ్మెల్యే కేసీఆర్ ఓడించేందుకు గజ్వేల్ బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ బరిలోకి దిగిన విషయం తెలిసిందే. ఆయన గజ్వేల్ నియోజకవర్గంలో లేవనెత్తిన బీసీ నినాదం ముదిరాజ్ కుల వోట్లను రాబట్ట లేకపోయారు. నియోజకవర్గంలో ముదిం ాజ్ కులం ఓట్లు 65 వేల వరకు ఉన్నాయని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓట్లతో కలిసి 1.65 లక్షల ఓట్లు నియోజకవర్గంలో ఉన్నాయి. ఇవేవీ ఈటల రాజేందర్‌కు కలిసి రాలేదని తెలుస్తుంది. చివరకు ఈ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ సమీపంలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీ వెళ్లిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు నిర్వాసితులు సైతం పెద్దగా ఆదరించలేదని ఓటింగ్ బట్టి తెలుస్తోంది. 23 రౌండ్లో ఎక్కడ రాజేందర్ కు ఆదిక్యం కనిపించలేదు. అంతేకాదు నియోజకవర్గంలో 2.74 లక్షల ఓట్లలో యువత ఓట్లే 1.45 లక్షల వరకు ఉన్నట్లు సమాచారం. ఓట్లు మాత్రం ఈటల రాజేంద్రకు రాలేకపోయాయి. మల్లన్న సాగర్ ఓట్లపై ఈటల రాజేందర్, పార్టీ నాయకులు ఎంతో ఆశలు పెట్టుకున్న బిజెపి వైపు మళ్లించక పోయారు. ఈ ఎన్నికల్లో ఈటెల రాజేంద్రకు 66,653 ఓట్లు వచ్చాయి. గతంలో 2014లో టిడిపి అభ్యర్థి ఒంటేరు ప్రతాప్ రెడ్డి కెసిఆర్‌పై పోటీ చేశారు. ఎన్నికల్లో ప్రతాపరెడ్డికి 66 వేలపైచిలుకు ఓట్లు వచ్చాయి. ప్రతాప్ రెడ్డి 2018లో ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో ఉంటే 65 వేల ఓట్లు వచ్చాయి. ఈటెల రాజేందర్ గజ్వేల్ నుండి పోటీ చేసిన వంటేరు ప్రతాపరెడ్డి అంతా కూడా పోటీ కూడా ఇవ్వలేకపోయారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

నేల సంరక్షణ అందరి బాధ్యత

- ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీదేవి



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

నేల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీదేవి అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ప్రపంచ నేలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'నేల, నీరు జీవనానికి మూలం' వీటిని కాలుష్యం చేయకుండా ఆరోగ్యకరమైన నేల, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందన్నారు. నేల యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పంట మార్పిడి, చౌడును తగ్గించే మార్గాలు, యాసంగి సాగుకు అనువైన ఆరుతడి పంటలతో నేలను కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు పత్తి కట్టెను, వరి మొదళ్లను పంట పొలంలో కాల్చివేయడం వలన గాలి కాలుష్యంతో పాటు మొక్కలోని పోషకాలు కోల్పోతాయన్నారు. వాటిని యంత్రం ద్వారా ముక్కలుగా చేయడం వలన మొక్కలోని పోషకాలు నేలలో చేరడం వలన ఎరువుల మోతాదు తగ్గించవచ్చని సూచించారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులకు నేల, నీరు జీవనానికి ఆధారం ముఖ్య అంశాన్ని ఉద్దేశిస్తూ చిత్రలేఖనం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ జక్కుల విజయ్, శాస్త్రవేత్తలు జయ,రమాదేవి,ఉమారాణి, శ్వేత, తోర్నాల, ఇర్కోడు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, దేశ్ పాండే ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్‌రావును గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం మంగళ వారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోగజ్వేల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జక్కిద్దీన్, కౌన్సిలర్లు బొగ్గులు చందు,బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, పంబాల అర్చన శివకుమార్, బబ్బురి రజిత గౌడ్, రహీం, అతెల్లి శ్రీనివాస్, అల్వాల బాలేష్,తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, వంటేరు గోపాల్ రెడ్డి ఉమ, మరియు కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు రాజీనామా



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వంలో రై తులకు సేవ చేసే అవకాశాన్ని కల్పించి నందుకు మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డైరెక్టర్లు కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వెల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించి పార్టీ శ్రేణులతో రైతులకు సేవల అందించడం జరిగిందని అన్నారు. వచ్చే కొత్త ప్రభుత్వంలో రైతుల సమస్యలపై పోరాటానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

విజయాన్నందించిన మార్పు

- అభ్యర్థుల విజయాపజయాల్లో ద్వితీయ శ్రేణి నాయకుల పాత్ర
- మానకొండూర్ నియోజకవర్గంలో పదేండ్ల తర్వాత కాంగ్రెస్ పాగా
- కాంగ్రెస్‌కు కలిసోచ్చిన సీపీఐ మద్దతు



నవతెలంగాణ-బెజ్జంకి

యువత బలిదానాలను నివారించాలనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి సుమారు పదేండ్లు రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు రేవంత్ రెడ్డి చేపట్టడం, ఈ క్రమంలోనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తెలంగాణ రాష్ట్ర ఎన్నికలపై ప్రభావం చూపిందనే అభిప్రాయలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు తీసుకున్న 'మార్పు' నినాదం, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రెడ్డి, బడుగు బలహీన సామాజిక వర్గాల ఓట్లు, ద్వితీయ శ్రేణి నాయకుల కృషి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటువ్వడానికి ప్రధాన అంశాలని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమిలో ద్వితీయ శ్రేణి నాయకుల వ్యవహరించిన తీరు ప్రధాన పాత్ర పోషించాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో,బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమిలో ద్వితీయ శ్రేణి నాయకులే కీలకమవ్వడం విశేషం. ప్రభుత్వ ఏర్పాటుచేసి పరిపాలన చేపట్టనున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజాదారణను నిలుపుకోవాలని అయా పార్టీల నాయకులు సూచిస్తున్నారు.

పదేండ్ల తర్వాత కాంగ్రెస్ పాగా

రాష్ట్రం ఇచ్చిన నుండి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఒడిదోడుకులను ఎదుర్కొంటు ఎగిసిపడిన కెరటంల రాష్ట్రంలో పదేండ్ల తర్వాత పాగ వేసి తన పూర్వ వైభవాన్ని చాటుకుంది.మానకొండూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పరిపాలనలో ఎంతో సంయమనంతో ఒడిదోడులను ఎదుర్కొంటూ మొక్కవేని పట్టుదలతో పని చేశారు.

ఈ శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలనే బేదం లేకుండా సమిష్టిగా పట్టుదలతో రాత్రింబవళ్లు పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయంలో కీలకపాత్ర పోషించారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన పూర్వ వైభవాన్ని కోనసాగినించనుంది.

కలిసోచ్చిన సీపీఐ మద్దతు

రాష్ట్రంతో పాటు నియోజకవర్గాల్లోని ప్రతి మండలంలో సీపీఐ పార్టీ నాయకులు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ శాయశక్తుల కృషి చేశారు. అభ్యర్థుల విజయాల్లో సీపీఐ పార్టీ ప్రధాన భూమికను పోషించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధానభూమికని అ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

అమరుల త్యాగాన్ని గుర్తించిన ప్రజలు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అకాంక్షను విస్మరించి అధికారమే ప్రధాన ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సాగించింది. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో శ్రీకాంతాచారి అత్మహత్యకు పాల్పడిన నవంబర్ 30న రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరిగాయి. కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతిచెందిన డిసెంబర్ 3న ఎన్నికల పలితాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పి అమరుల త్యాగాలకు గుర్తింపునిచ్చారు. ప్రభుత్వంలో 'మార్పు' ను తీసుకువచ్చిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు.

– సంగెం మధు, సీపీఐ జిల్లా నాయకుడు.బెజ్జంకి

కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు

కాంగ్రెస్ నాయకులు పత్తి నర్సింలు యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి రెడ్డి ఓడిపోయారని పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దని ఆ పార్టీ నాయకులు పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఎన్నికలలో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా పనిచేసిన బూత్ కమిటీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ తెలంగాణను అప్పులపాలు చేశారన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలలో సర్పంచులను, ఎంపీటీసీలను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీని మండలంలో శక్తివంతం చేయడానికి కార్యకర్తలు నాయకులు నర్సారెడ్డి అధ్వర్యంలో పని చేస్తామన్నారు.

ఘనంగా దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ మునిపల్లి



అందోలు ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ జన్మదినం పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేళాసంఘం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యువత ఎమ్మెల్యే దామోదర్ రాజనర్సింహ అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువత నాయకుడు ప్రదీప్ రెడ్డి పటేల్ ఆందోల్ శాసనసభ్యులుగా విజయం సాధించిన దామోదర రాజనర్సింహ జన్మదిన రోజున మంత్రి పదవి వరించడం శుభసూచకమని ఆందోల్ ప్రజలందరూ సంతోషించే సమయమని అన్నారు. గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సీఎం కావాలంటూ హోర్డింగ్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

నవ తెలంగాణ - పటాన్ చెరు



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీఎం కావాలంటూ ఓ వ్యక్తి హోర్డింగ్ ఎక్కి హల్‌చల్ చేశాడు. వివరాలలోకి వెళ్తే ఖమ్మం జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు మండలంలోని ఇస్నాపూర్‌లో కాంట్రాక్ట్ లేబర్‌గా పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి ఇవ్వాలంటూ మంగళవారం సాయంత్రం పటాన్‌చెరు మండలంలోని ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద హోర్డింగ్‌పైకి ఎక్కి నిరసనకు దిగాడు. 'రేవంత్‌రెడ్డి సీఎం కావాలి. లేకుంటే పైనుంచి కిందికి దూకి ఆత్మహత్య చేసుకుంటా' అని వెంకటేశ్వర్లు అరవడంతో ఒక్కసారిగా అక్కడున్నవారు అతనికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పటాన్‌చెరు పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గంటకుపైగా అతనికి నచ్చజెప్పారు. పోలీసుల జోక్యంతో శాంతించిన వెంకటేశ్వర్లు కిందకు దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం నచ్చజెప్పి ఇంటికి పంపించారు.

కమ్ముకున్న ముసురు



- జాగ్రత్తలు అవసరం అంటున్న వైద్యులు
- కరెంటుతో జాగ్రత్తలు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా వ్యాప్తంగా ముసురు వర్షం కమ్మేసింది. 48 గంటలుగా చిరుజల్లులు కురుస్తున్నాయి. సోమవారం నుంచి ముసురు వర్షం కురుస్తుండటంతో రోడన్నీ బురదమయమయ్యాయి. గ్రామాలలో రోడ్లు జలమయం, చిత్తడిగా మారడంతో వాహనదారులు జారిపడుతున్నారు. వర్షం నీరు రోడ్లపై నిలుస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వృక్షాలు నెలకొరుగుతుండగా, ఫీడర్ల ట్రిప్‌తో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తడిసి ముద్దవుతున్నారు. చిన్నపిల్లలు వర్షంతో, చల్లటి గాలులతో జలుబు, ఇతరత్రా రోగాల బారిన పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం..

వరుసగా కురుస్తున్న వానలతో, చల్లటి గాలులతో ఫ్లూ ఇన్‌ఫెక్షన్లు పెరుగుతాయి. ఇవి పాఠశాలలకు వెళ్లే పిల్లల్లో బాగా కనిపిస్తున్నాయి. డెంగీ కేసులు, అస్తమా రోగుల్లో కూడా తీవ్ర సమస్యలు పెరుగుతున్నాయి. నీళ్ల కలుషితం కావడం వల్ల డయేరియా వచ్చే ప్రమాదాలున్నాయి. ఇంట్లో మొక్కల కుండీలతో సహా ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. కాచి చల్లార్చిన గోరు వెచ్చని నీరు తాగితే మంచిది. ఐస్‌క్రీమ్స్, కూల్ డ్రింక్స్, ఫ్రిజ్‌లోని చల్లటి వస్తువులకు దూరంగా ఉండాలి. వేడి పదార్థాలు తీసుకోవాలి. గుడ్లు, డ్రై ఫ్రూట్స్, పాలు వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. జ్వరం కనిపించినా, గొంతు నొప్పి, తీవ్రమైన దగ్గు, తెమడ, ఆయాసం.. శ్వాస ఇబ్బందులు పెరిగినా.. లో బీపీ వంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.

కరెంట్‌తో కాస్త భద్రం....

కురుస్తున్న ముసురు వర్షాలతో విద్యుత్ ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉంది. ఈదురు గాలులతో కూడిన ముసురుకు చెట్ల కొమ్మలు విరిగి లైన్లపై పడే అవకాశం ఉంది. కండక్టర్లు తెగి, స్తంభాలు నేలకూలే ప్రమాదం ఉంది. కునపెంకు ఇళ్లలో, పూరి గుడిసెలలో, హస్తర్ కర్ చేయని ఇండ్లలో ముసురు వల్ల వర్షం నీరు కొంచెం కొంచెం వర్షపు నీరు గోడలు తడిసి కరెంటు వైర్లకు కానీ, కరెంటు పైపులలో కానీ పోయే అవకాశాలు ఉంటాయి. దీని మూలంగా షాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. గోడలు తడిచినవారు, వైర్లు తడిసినవారు విద్యుత్ స్విచ్లు వేసే ముందు జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైతే చిన్న కట్టెపుల్లలతో కానీ, ప్లాస్టిక్ కవర్లను చేతికి తొడుకొని వేసుకోవడం మంచిదని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. అవసరమైతే వెంటనే విద్యుత్ అధికారులకు తెలియజేయాలని చెబుతున్నారు.

భౌతిక శాస్త్రంలెక్చరర్ లెఫ్టినెంట్ భవానికి ఓయూ డాక్టరేట్

- శ్రమిస్తే సముచిత స్థానం మనదే..
- గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్ లెఫ్టినెంట్ భవాని
- ప్రతి ఒక్కరు శ్రమిస్తే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారు.
- ఎన్సిసి క్యాంపు తో ప్రత్యేక గుర్తింపు







నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

కష్టపడేతత్వం ఉంటే ప్రతి ఒక్కరికీ ఉన్నత స్థానం ఎప్పటికైనా లభిస్తుంది. చదువుతోపాటు అన్ని రంగాల్లో యువత చైతన్యవంతులైతే ఉన్నత శిఖరాలకు దోహదపడుతుంది. శ్రమ, క్రమశిక్షణ, సంస్కారం, సంప్రదాయాలలో యువత ముందుండాలి. అప్పుడే మంచి పొజిషన్‌లో ఉంటారు. ఇందుకు నిదర్శనం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర హబ్‌లో భౌతిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్‌గా పని చేస్తున్న లెఫ్టినెంట్ మచ్చ భవాని. విద్యార్థులకు మంచి బోధన చేస్తున్న భవాని ఇటీవల ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్నారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన మచ్చ వెంకట దాసు సులోచనల కుమార్తె. వారి కుమార్తె అని చెప్పుకోవడానికి గర్వంగా చెప్పుకునేలా శ్రమించే తత్వం ఉన్న వ్యక్తి. మెదక్ జిల్లా తూప్రాన్‌లో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఏడవ, పదవ తరగతిలో మండల స్థాయి రాంకును తెచ్చుకున్నారు. ఇంటర్మీడియేట్‌లో రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డును పొందారు. వివాహం అయినప్పటికీ తన విద్యాభ్యాసాన్ని ఆపకుండా ప్రజ్ఞాపూర్‌కు చెందిన భర్త ఆడేపు నర్సింహులు, అత్త మామల సహాయంతో గజ్వేల్ డిగ్రీ కళాశాలలో చదివి కళాశాల టాపర్‌గా నిలిచారు. సిద్దిపేట ప్రభుత్వ పీజీ కళాశాలలో భౌతకశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌ను డిస్టింక్షన్‌లో పూర్తి చేశారు. 2011లోకాంట్రాక్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూనే నీట్ అర్హత సాధించారు. 2013 లో ఏపీపీఎస్సీ ద్వారా డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించారు. 2014 ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకొని బంగారు పతకాన్ని సాధించారు. సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ విధులు నిర్వహింస్తునే,ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ నీ దక్కిచుకోన్నారు. 2017 లో ఉస్మానియా విశ్వ విద్యాలయం లో పి హెచ్ డీ అడ్మిషన్ పొందారు. సాలిడ్ కంపోసిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ తయారీ, క్యారెక్టరిజషన్ ల పై పరిశోదనని ప్రొఫెసర్ యం. ప్రసాద్ గారి ఆధ్వర్యంలో పూర్తిచేసారు.ఇటీవల తన పి హెచ్ డీ, వైవాని భౌతిక శాస్త్ర డిపార్ట్మెంట్ నందు సమర్పించారు. తన నిర్విరామ కృషికి, పట్టుదలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల బృందం డాక్టర్ భవాని ని అభినందించారు. తన విజయానికి సహాయ సహకారాన్ని అందించిన తన కుటుంబ సభ్యులకి, గురువు లకి, మిత్రులకి, శ్రేయోభిలాషిలకు, తోటి అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.తనకు రీసెర్చ్ చేయడానికి ఎంతగానో సహరించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ బాలుర డిగ్రీ ఎడ్యుకేషనల్ హబ్‌లో ఎన్‌సీసీ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. మొదట కాలేజీ విద్యార్థులు ఎన్‌సీసీ శిక్షణపై అవగాహన కల్పించారు. ఇందుకు ప్రత్యేక బాధ్యతలు లెఫ్టినెంట్‌గా బాధ్యతలు తీసుకొని విద్యార్థుల క్రమశిక్షణకు బాసటగా నిలిచారు. ప్రతి విద్యార్థిని చదువులో భాగంగా ఎన్సీసీపై శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఒక సంవత్సరంలో రాష్ట్రస్థాయి ఎన్సీసీ శిక్షణ గజ్వేల్‌కు తీసుకువచ్చారు. ఈ విషయంలో ఎంతోమంది ఉన్నత అధికారుల మన్ననలు పొందారు. ద్యార్థుల కోసం ఎంతో శ్రమిస్తున్నారని కితాబిచ్చారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత, గజ్వేల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్ లు విద్యార్థులకు ఎన్సిసి క్యాంప్ నిర్వహణపై తీసుకున్న శ్రద్ధకు ఆమెను అభినందించారు.



అన్నింట్లో నెంబర్ వన్ భవాని

చిన్నతనం నుంచి డాక్టర్ భవానికి ఆత్మవిశ్వాసం ఎక్కువ.. తాను ఏదైతే అనుకుంటుందో ఆ పనిని కచ్చితంగా సాధించాలని దృఢత్వాన్ని కలిగి ఉన్న వ్యక్తిత్వం ఆమెది.ఆ ఆత్మవిశ్వాసమే నేడు భవానికి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాల, ఆ తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. ఎంపీసీలో 955 మార్కులు సాధించి, రాష్ట్ర ప్రతిభ అవార్డులు దక్కించుకుంది. అదే సమయంలో కబడ్డీ, వాలీబాల్, అట్లాటిక్స్, లోను రాణించింది. మెదక్ జిల్లా కబడ్డీ క్యాప్టెన్ గా బాధ్యతలు నిర్వహించి, రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది. డిగ్రీ కళాశాల లెక్చరర్ గా బాధ్యతలు చేపట్టి ఎన్సిసి లెఫ్టినెంట్ గౌరవాన్ని అందిపుచ్చుకుంది. తనకు ఏమాత్రం సంబంధం లేకున్నా ఎన్సిసి లో తనదైన ముద్రను వేయడంలో ఆమె ప్రతిభ ఎంతగానో ఉంది. రెండేళ్లపాటు ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించి, తనలోని నాయకత్వ లక్షణాలతో జిల్లా అధికారులను మెప్పించ గలిగింది.

ఆమె అందరికీ ఆదర్శం

చిన్న పని చేయడానికి నానా తంటలు పడుతున్న ఈ రోజుల్లో పనిలోనే సంతోషాన్ని పొందుతున్న భవాని నేటి మహిళలకు ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని తపనతో ఆమె పడరాని కష్టాలు పడ్డారు. 2011 లోని భవానికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి యోగక్షేమాలు చూసుకుంటూ తన అత్త, మామ, భర్త, సహకారంతో గజ్వేల్ లో కాంట్రాక్టు లెక్చరర్ గా పనిచేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు గజ్వేల్ లో చదువు చెప్పి, సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హైదరాబాద్ కు కోచింగ్ సెంటర్ కు వెళ్లేవారు. ఇలా ఆరు నెలల పాటు వందల కిలోమీటర్లు రాకపోకలు సాగించారు. ఎట్టకేలకు ప్రభుత్వ అధ్యాపకురాలిగా ఉద్యోగం సాధించారు. ఫిజిక్స్ లెక్చరర్ గా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే వైస్ ప్రిన్సిపాల్, గా రెండేళ్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎన్సిసి లెఫ్టెంట్ గా మరో బాధ్యత తీసుకున్నారు. ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ప్రిన్సిపల్ గా అవార్డులు ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, ల చేతుల మీదుగా రూ. 51 వేల నగదు రివార్డులు సైతం అందుకున్నారు.

కేతకిలో మాణిక్‌రావు ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం నుంచి రెండవసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే కావడంతో తన సొంత గ్రామమైన ఝరాసంగంలో అడుగిడి పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమృత గుండంలో పాదాచరణ చేసి గర్భగుడిలోని స్వామివారికి అభిషేకించి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

చేసిన అభివృద్దే గెలిపించింది...

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఓ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తనను మరోసారి ఎన్నుకున్నారన్నారు. ఎప్పటిలాగే నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకు మార్, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


పరిశోధన కోసం గీతం ప్రొఫెసర్‌కు యూకే ఆహ్వానం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ మోతహర్ రెజా ఈనెల 1 నుంచి 15 తేదీ వరకు విద్యా పరిశోధన చేపట్టడానికి యునైటెడ్ కింగ్డమ్ (బ్రిటన్)లోని డూండీ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆహ్వానించింది. యూనివ ర్సిటీ ఆఫ్ డూండీలోని ఎన్విరాన్మెంటల్ ఫ్ల్యూయిడ్ మెకానిక్స్ లెక్చరర్ డాక్టర్ అనిర్బన్ గుహ స్లిప్ వాల్ ఎఫెక్ట్ ఆన్ మైక్రోచానెల్ ఫ్లూయిడ్ స్టెబిలిటీ అండ్ బయో మెడికల్ డివెస్ట్ అప్లికేషన్స్' అనే అంశంపై పరిశోధన చేపట్టేందుకు డాక్టర్ రెజాను ఆహ్వానించారు. ప్రొఫెసర్ రెజా పర్యటనకు భారత ప్రభుత్వ సంస్థ సెర్బ్‌లోని గణిత పరిశో ధన ప్రభావం కేంద్రీకృత మద్దతు (మాట్రిక్స్) కార్యక్రమం ద్వారా ఆర్థిక సౌజన్యాన్ని అందిస్తోంది. విదేశాల్లోని విశ్వవి ద్యాలయాలతో పరిశోధన సహకారాన్ని పెంపొందించడం, గీతం హై దరాబాద్ లోని గణితశాస్త్ర విభాగాన్ని మరింత ప్రోత్సహించడం లక్ష్యంగా డాక్టర్ రెజా ఈ పర్యటనను చేపట్టారు. ఈ సహకారం ఆయన పరిశోధన పురోగతికి గణనీయంగా దోహద పడుతుందని, అదనపు నిధుల అవకాశా లను సృష్టించగలదని భావిస్తున్నారు. ఈ ఏడాది డాక్టర్ రెజా నాలుగు వ్యాసాలను ప్రముఖ సైంటిఫిక్ జర్నళ్లలో ప్రచురించడం పరిశోధన పట్ల ఆయన నైపుణ్యం, అంకిత భావాన్ని తెలియజేస్తోంది.డాక్టర్ రెజాకు దక్కిన ఈ గౌరవం పట్ల గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం, గీతం హై దరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేశ, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ, మేనేజ్మెంట్ డీన్-పరిశోధన డైరెక్టర్ డాక్టర్ రాజా ఫణి పప్పు, వివిధ విభాగాల అధిపతులు, సహోధ్యాపకులు పలువురు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

కేసీఆర్‌ను కలిసిన వెంకటేశంగౌడ్



నవతెలంగాణ జిన్నారం


భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ నేత ఉద్యమ నాయకుడు జిన్నారం వెంకటేశంగౌడ్ మంగళవారం కలిశారు. కేసీఆర్ జిన్నారం వెంకటేష్‌గౌడ్‌ను ఆప్యాయంగా పలకరించారు.

ముసురుతో రైతులకు ఇబ్బందులు

నవ తెలంగాణ - సిద్దిపేట

తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షం కారణంగా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలో ప్రధానంగా రైతులు సాగు చేసిన వరి పంట అనేక ఎకరాలలో చేతికి వచ్చినప్పటికీ ముసురుతో వాటిని కోయలేని పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పంటను వర్షం కారణంగా కొనుగోలు ఆలస్యం అవుతోంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతున్నది. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాలలో మార్కెట్ యార్డులు ఉండడంతో అంతగా ఇబ్బందులు లేకున్నా గ్రామాలలో మాత్రం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో పాటు కొనుగోలు చేసే అధికారులు, సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఇంకా చాలా ఎకరాలలో వరి పంట కోతకు సిద్ధంగా ఉంది. అకాల వర్షం మూలంగా చేతికి అందించిన వరి చేను నానడంతో కొయ్యడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. హార్వెస్టర్లు తీసుకొచ్చినప్పటికీ అవి పొలాలలో దిగబడుతున్నాయి. దీంతో చేతికి అందివచ్చిన పంటను కూడా దక్కించుకోవడంలో రైతులు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం..



నవతెలంగాణ-కోహిర్

జహీరాబాద్ నియోజకవర్గంలో మరోమారు గెలుపొందని ఎమ్మెల్యే మాణిక్‌రావును, అలాగే రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్‌లను కంటెస్టెడ్ జెడ్పీటీసీ మ్యాథరి ఆనంద్ బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి.. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా కోహిర్ మండలం, నియోజకవర్గ అభి వృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింలు యాదవ్, వెంకటాపురం సర్పంచ్ కె రాజశేఖర్, మాజీ మార్కెట్ చైర్మెన్ రామకృష్ణ రెడ్డి, మండల కంటెస్టెడ్ జెడ్పీటీసీ మ్యాథరి ఆనంద్, సహకార బ్యాంక్ డైరెక్టర్ కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి, గొట్టిగరపల్లి భూమన్న, మాద్రి గ్రామ సర్పంచ్ రమేష్ సాగర్, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం ఏ వాహిద్, మాజీ సర్పంచ్ కలిమ్, ఒమర్ అహేమద్, నాగరిగారి సంపత్ కుమార్, ఆనంద్ రాజినెల్లి, నర్సింలు యాదవ్, అనిల్ రాజినెల్లి, మధుకర్ ఫాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

చిరాకుపల్లి సర్పంచ్‌పై పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుపై చిరాకుపల్లి సర్పంచ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని దళిత సంఘాల నాయకులు బండి మోహన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సర్పంచ్‌పై ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో బండి మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మేమే అధికారంలోకి వస్తున్నాం.. ఇక్కడి ఎమ్మెల్యే ఏమీ చేయలేరంటూ ఎమ్మెల్యేను సదరు సర్పంచ్ దూషించాడన్నారు. దళిత ఎమ్మెల్యేపై అసభ్యంగా, ఇష్టాను సారంగా మాట్లాడితే ఊరుకునేది లేద ని హెచ్చరించారు. పోలీసులకు వీడియో ప్రూఫ్‌లతో సహా ఫిర్యాదు చేశామని.. వెంటనే సర్పంచ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, జహీరా బాద్ పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారయణ, మచెందర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్రోళ్ల శివప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజు,ఎంపీటీసీ బాబు, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు లక్ష్మీకాంత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్, సీనియర్ నాయకులు మోహిఉద్దీన్‌లు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి హార్థిక శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట

నూతన ముఖ్యమంత్రిగా ఎన్నిక కాబోతున్న అనుముల రేవంత్ రెడ్డికి హార్థిక టీపీటీఎఫ్ నాయకులు జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ పౌరసమాజం, మేధావులు, విద్యా, సామాజిక వేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు స్వీకరిస్తూ ప్రజాస్వామ్యయుత పరిపాలన అందించాలని కోరారు. విద్య,వైద్య రంగాలకు ప్రాముఖ్యత కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న రేవంత్ రెడ్డికి పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షులు పి.రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్.కనకారెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం 3వ శాసనసభ 2వ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని అధిష్టానం ఎంపిక చేయడం శుభ పరిణామం అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ఈ ప్రభుత్వమైనా పరిష్కరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు.